www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా..
RNI No : TGTEL/25/A1676
మంగళవారం
17-02-2026
సంపుటి : 01 | సంచిక : 217 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్






# పురపాలికలపై కాంగ్రెస్ జెండా

- సొంతంగా 4, మద్దతుతో 2 కార్పొరేషన్లు కైవసం
- 116 మున్సిపాలిటీల్లో 85 హస్తగతం
- 17 మున్సిపాలిటీలతో సరిపెట్టుకున్న బీఆర్ఎస్
- బీజేపీ 1, ఏఐఎఫ్‌బీ 1, స్వతంత్ర 1 స్థానాలకు పరిమితం
- 11 మున్సిపాలిటీల్లో ఎన్నికలు వాయిదా
- ప్రమాణ స్వీకారం చేసిన మేయర్లు, చైర్మన్లు,వైస్ చైర్మన్లు

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల తర్వాత అసలు చర్చ మేయర్ పీఠాలు, హంగ్ వచ్చిన మున్సిపల్ స్థానాల చుట్టూనే తిరిగింది. ఫిబ్రవరి 11న పోలింగ్ జరిగింది. ఫిబ్రవరి 13న కౌంటింగ్ పూర్తయింది. వార్డు ఫలితాలు వెలువడగానే ఏడు కార్పొరేషన్లలో మేయర్ ఎంపికపై రాజకీయ కదలికలు వేగం పుంజుకున్నాయి. ఆధిక్యత ఉన్న చోట్ల నిర్ణయాలు సులభంగా సాగగా, హంగ్ పరిస్థితులు ఉన్న చోట్ల ఒప్పందాలు కీలకమయ్యాయి. ఈ క్రమంలో సోమవారం మున్సిపల్, కార్పోరేషన్లలో పాలకవర్గాలు కొలువుదీరావు. ఈ సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మన్..,

మిగతా2లో...


## ఏఐ సమ్మిట్.. భారత్ వేగవంతమైన వృద్ధికి నిదర్శనం

- ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచ దేశాలకు భారత యువత ప్రతిభ, సామర్థ్యం తెలుస్తాయి
- ప్రపంచ అభివృద్ధిలో భారత్ సహకారాన్ని మరింత పెంచుకునేందుకు ముందడుగు వేస్తోంది
- ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, పాలన వంటి అనేక రంగాల్లో ఏఐది కీలక పాత్ర: ప్రధాని మోడీ


2

## కాంగ్రెస్‌కు మాజీమంత్రి జీవన్ రెడ్డి గుడ్‌బై?

- రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం
- కాంగ్రెస్ పార్టీలో కొనసాగడంపై ఆలోచిస్తున్నా.. భవిష్యత్ ఏంటో గోచరించట్లేదన్న జీవన్ రెడ్డి


2

## బీసీల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తాం

- బీసీల కుల గణన తర్వాతే ఎంపీటీసీ, జెడ్పీటీసీఎన్నికలు జరపాలి
- జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది: ఆర్. కృష్ణయ్య

2



## ఏపీలో కలిసిన 5 గ్రామాలు తిరిగి ఇవ్వండి

- భద్రాచలం భూములను అప్పగించండి
- పెద్దవాగుప్రాజెక్ట్ శాశ్వత మరమ్మతులకు నిధులు
- టీటీడీ ఆలయ నిర్మాణానికి అనుమతి
- తిరుమల కొండపై తెలంగాణకు ఐదెకరాల స్థలం
- సత్తుపల్లి-కొవ్వూరు, పెనుబల్లి-అమరావతి రైల్వే లైన్ల నిర్మాణానికి సహకారం
- ఏపీ సీఎం చంద్రబాబుకు ప్రతిపాదించిన మంత్రి తుమ్మల
- ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న చిక్కుముడి అంశాలపై సుదీర్ఘ చర్చ

2

